ప్రజాశక్తి
ఆదివారం 8 జనవరి 2023
5
అల్లూరి సీతారామరాజు



ఉపాధి హామీపై సోషల్ ఆడిట్

ప్రజాశక్తి - పెదబయలు: స్థానిక మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కార్యాలయంలో శనివారం సోషల్ ఆడిట్ను ఎంపీపీ బోండా వరహాలమ్మ అధ్యక్షతన నిర్వహించారు. అధికారులు మాట్లాడుతూ,య గ్రామాల్లో ప్రతి కుటుంబానికి 100రోజులు పని కల్పించాలని, 2022-23ఆర్థిక సంవత్సరానికి అవసరమైన పనులు గుర్తించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కె.బాంజుబాబు, ప్రాజెక్ట్ డైరెక్టర్ నిర్మల, డివిజ గిరిబాబు, ఏపిడిఎల్ పూర్ణయ్య, సర్పంచ్ లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.



పాల్గొన్న ప్రజా ప్రతినిధులు

కాఫీ రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి

కాఫీ రైతు సంఘం జాతీయ నాయకులు చిన్నబాబు

ప్రజాశక్తి-అనంతగిరి: గిరిజన రైతులు పండించిన కాఫీ పంటకు ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించాలని కాఫీ రైతు సంఘం జాతీయ ఉపాధ్యక్షులు జి.చిన్న బాబు డిమాండ్ చేశారు. పైనంపాడు పంచాయతీ పైనంపాడు గ్రామంలో శనివారం ఏర్పాటు చేసిన కాఫీ రైతుల సదస్సులో ఆయన రైతులను ఉద్దేశించి మాట్లాడారు. కాఫీ రైతులకు రూ.60. కోట్లు బకాయిలు తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. గిరిజనులు పండించే కాఫీ, మిరియాలను ఐటిడిఏ కొనుగోలు చేయాలన్నారు. కాఫీ రైతులకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలన్నారు. కాఫీ పండు కిలో రూ.100, చెరి కాఫీ రూ. 270 నుండి 300, మంచి మిరియాలు కిలో రూ.1000లకు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. గిరిజన సంఘం మండల అధ్యక్షులు సివేరి. కొండలరావు మాట్లాడుతూ, ప్రతి కాఫీ రైతులకు బేబీ పల్పర్, నిచ్చెనలు అందించాలనారు. తోటలు కాలిపోయినపుడు నష్టపోయిన పరిహారం ఇవ్వాల న్నారు. నేరుగా ప్రభుత్వం కొనుగోలు చేయక పోవడంతో దళారులను ఆశ్రయించాల్సి వస్తుందన్నారు.

కాఫీ రైతు సంఘం పంచాయతీ నూతన కమిటీ ఎన్నిక జరిగింది. పంచాయతీ కాఫీ సంఘం కార్యదర్శిగా పి మలేష్. అధ్యక్షులుగా పి.సుందర్, కమిటీ సభ్యులుగా గెనుబాబు, మల్లన్న, పోతురాజు, అప్పారావు. ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సదస్సులో సుమారు 300 మంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న చిన్నబాబు



ఆందోళన చేస్తున్న గిరిజనులు

రియల్ ఎస్టేట్ వ్యాపారుల దౌర్జన్యంపై

గిరిజనుల ఆందోళన

ప్రజాశక్తి-పాడేరు: తమ జిరాయితీ భూములను దౌర్జన్యంగా దురాక్రమణ చేసేందుకు రియల్ ఎస్టేట్ వ్యాపారులు తమను బెదిరిస్తున్నారని అనంతగిరి మండలం రొంపిల్లి పంచాయతీ బూరిగ, చిన్నకోనెల గ్రామాల గిరిజనులు శనివారం సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద ఆందోళన నిర్వహించారు. జిల్లా ఉన్నత అధికారులు స్పందించి తమకు రక్షణ కల్పించాలని గిరిజనులు డిమాండ్ చేశారు. రియల్ ఎస్టేట్ వ్యాపారులు తమ పట్ల దౌర్జన్యంగా వ్యవహరిస్తూ గ్రామాలను విడిచి పోవాలని హెచ్చరిస్తున్నారని వారు భయాందోళన వ్యక్తం చేశారు. పూర్వకాలం నుంచి ఈ రెండు గ్రామాల్లో 72 గిరిజన కుటుంబాలు వారసత్వంగా తమకు లభించిన జిరాయితీ భూములను సాగు చేసుకుంటూ జీవనోపాధి పొందుతున్నామని తెలిపారు. ఈ రెండు గ్రామాల్లో సుమారు 120 ఎకరాల జిరాయితీ భూమి మెట్టు వ్యవసాయం చేసుకుంటూ ఉపాధి హామీ పథకం జాబ్ కార్డులు కలిగి జీవనోపాధిని పొందుతున్నామని వారు తెలిపారు. రియల్ ఎస్టేట్ వ్యాపారులతో తమకు అన్యాయం జరుగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కే గోవిందరావు, వార్డు సభ్యుడు బద్దాయిని పెంటయ్య గ్రామ గిరిజనులు సోముల అప్పలరాజు, పోలమ్మ పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షా కేంద్రం ఏర్పాటు చేయాలి

సీలేరు కాలేజీ వద్ద విద్యార్థుల ఆందోళన



కాలేజీ ఆవరణలో నిరసన తెలియజేస్తున్న విద్యార్థులు, కాంగ్రెస్ నేతలు

ప్రజాశక్తి -సీలేరు: సీలేరు కాలేజీలో ఇంటర్ పరీక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ శనివారం జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి కారే శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాలేజీ ఆవరణలో నిరసన చేపట్టారు. మధ్యాహ్న భోజనం విరామ సమయంలో కాలేజీ ముందు బైఠాయించి నినాదాలు చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ సీలేరులో ఇంటర్ పరీక్షా కేంద్రం ఏర్పాటుపై జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్ పాడేరు ఐటిడిఎ పిఒ రోణంకి గోపాలకృష్ణ, ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరారు. సీలేరు ఇంటర్ పరీక్షకేంద్రాన్ని జికె.వీధి తరలించడంతో సుమారు 50కిలోమీటర్ల దూరాన ఉన్న అక్కడకు అధ్వానంగా ఉన్న రోడ్డులో రాకపోకలు సాగించి పరీక్షలు రాయడానికి నాలుగేళ్లుగా విద్యార్థులు నానా ఇబ్బందులు పడుతున్నారని వాపోయారు. ఫలితంగా దాని ప్రభావం విద్యార్థులు పరీక్షలు రాయడంపై పడుతోందని ఆవేదన వెలిబుచ్చారు. విద్యార్థుల ఇక్కట్లు, వారి భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకుని సీలేరులో పరీక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు వానపల్లి. అప్పారావు, ఎం. సత్తిబాబు, చెల్లు శ్యామ్‌సన్ కారే భాస్కరరావు పాల్గొన్నారు.

అక్రమ కట్టడాలపై చర్యలు

ప్రజాశక్తి- హుకుంపేట: అనుమతులు లేకుండా కట్టిన అక్రమ కట్టడాలను జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కూల్చి వేస్తామని తహసీల్దార్ కె.రాజ్యలక్ష్మి హెచ్చరించారు. మండల కేంద్రంలో అనుమతులు లేకుండా కడుతున్న గిరిజనేతరుల అక్రమ కట్టడాలను తహసీల్దార్ రెవెన్యూ బృందంతో పర్యటించి నిలుపుదల చేయాలని ఇంటి యజమానులను హెచ్చరించారు. అనంతరం తహసీల్దార్ రాజ్యలక్ష్మి మాట్లాడుతూ, అనుమతులు లేకుండా మండల కేంద్రంలో అక్రమ కట్టడాలు కట్టరాదన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న చట్టాలకు లోబడి గిరిజనేతరులు ఉండాలని ఆమె సూచించారు. చట్టాలకు వ్యతిరేకంగా, అనుమతులు లేకుండా మండల కేంద్రంలో కట్టిన అక్రమ కట్టడాలకు విచారణ జరిపించి కూల్చి వేస్తామని ఆమె హెచ్చరించారు. అక్రమ కట్టడాలు నిలుపుదల చేయాలని వీఆర్వో డి.కొండబాబు చెబితే అతనిపై దౌర్జన్యం చేయడం సరికాదని ఆమె అన్నారు. విధులు నిర్వహిస్తున్న సిబ్బందిపై దూసురుగా ప్రవర్తించడం సరైన పద్ధతి కాదని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ. జి.రంగారావు, వీఆర్వో డి.కొండబాబు పాల్గొన్నారు.



హెచ్చరిస్తున్న తహశీల్దార్

త్వరితగతిన పనులు పూర్తి చేయాలి

- ఎమ్మెల్యే ఫాల్గుణ

ప్రజాశక్తి-పాడేరు టౌన్: అరకు నియోజకవర్గ పరిధిలోని అన్ని గ్రామాల్లో అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఐటిడిఏ పిఒ రోణంకి గోపాలకృష్ణకు అరకు ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ కోరారు. ఐటిడిఏలో పిఒను ఎమ్మెల్యే శనివారం కలిసిన అరకు నియోజకవర్గంలోని అభివృద్ధి పనులపై సుదీర్ఘంగా చర్చించారు. ముఖ్యంగా అన్ని గ్రామాల్లో మిషన్ కనెక్ట్ రోడ్ల పనులను త్వరిత గతిన పూర్తి చేయాలని, ముఖ్యమైన పలు అభివృద్ధి పనుల బకాయి సొమ్మును విడుదల చేయాలని కోరారు. అందుకు స్పందించిన పిఒ సంబంధిత పెండింగ్ పనులు సకాలంలో పూర్తి చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.



పిఒతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

సుబ్బారావు కృషి మరువలేనిది



సుబ్బారావు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న సిపిఎం నేతలు సీతారామ్ తదితరులు

ప్రజాశక్తి-కూనవరం : కమ్యూనిస్టు పార్టీ తొలితరం నాయకుల్లో కామ్రేడ్ సుబ్బారావు ఒకరని, పార్టీ పటిష్టతకు ఆయన ఎనలేని కృషి చేశారని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మంతెన సీతారామ్ అన్నారు. శనివారం కామ్రేడ్ సుబ్బారావు వర్ధంతి సందర్బంగా మేకల నాగేశ్వరావు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ముందుగా సుబ్బారావు చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సీతారాం మాట్లాడుతూ మండలంలో సిపిఎం విస్తరణకు దృఢ సంకల్పంతో పనిచేసారన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి బొప్పెన కిరణ్ మాట్లాడుతూ పార్టీ కోసం సుబ్బారావు చేసిన కృషి నేటితరం నాయకులు స్ఫూర్తి, ప్రేరణ కావాలన్నారు. మేకల నాగేశ్వరావు మాట్లాడుతూ సుబ్బారావు మన మధ్య లేకపోయినా, పార్టీ భవనానికి స్థలం ఇవ్వడం ద్వారా ఆయన ఎల్లపుడూ గుర్తుండిపోతారన్నారు. కార్యక్రమంలో మర్లపాటి నాగేశ్వరావు, పాయం సీతారామయ్య, సీసం సురేష్, వాణిశ్రీ, యర్రంశెట్టి శ్రీనివాసరావు, వెంకటేశ్వరావు, సోయం చిన్నబాబు, పల్లపు వెంకట్, సీనియర్ నాయకులు తలగాని నాగరాజు, జిల్లా మహిళా సంఘ అధ్యక్షురాలు కుంజ రాధ, బొర్రయ్య, తాళ్లూరి శ్రీనివాసరావు, సర్పంచులు వెంకమ్మ, షణ్ముఖరావు, కొండా ఈశ్వర్ పాల్గొన్నారు.

వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

ఐటిడిఎ పిఒ రోణంకి గోపాలకృష్ణ

ప్రజాశక్తి-హుకుంపేట: వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ఐటిడిఏ పిఓ రోణంకి గోపాలకృష్ణ సూచించారు. పెదగరువు బాలికల ఆశ్రమ పాఠశాలలో అమెరికన్ ఇండో ఫౌండేషన్, రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్య శిబిరాన్ని ప్రాజెక్ట్ అధికారి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భవతులకు, బాలింతలకు నాణ్యమైన వైద్యం అందించాలని సూచించారు. హైరిస్క్ గర్భవతులను హుకుంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి సిఫారసుతో జిల్లా ఆసుపత్రికి తరలించాలని సూచించారు. రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వైద్య శిబిరానికి స్పందన లభించిందని చెప్పారు. పెద్ద గరువు పరిసర ప్రాంతాల నుండి వచ్చిన గిరిజనులు 257 మందికి వైద్య సేవలు అందించారని చెప్పారు. ఆదివారం ఉప్ప ఆశ్రమ పాఠశాలలో వైద్య శిబిరం నిర్వహిస్తారన్నారు. రోటరీ క్లబ్ సహకారంతో 15తూనిక యంత్రాలను అంగన్వాడీ కేంద్రాలకు ఆయన పంపిణీ చేశారు. ఆశ్రమ పాఠశాలలో జిల్లాలోని ముఖ్యమైన అధికారుల పేర్లు, ఫోన్ నెంబర్లతో ఫ్లెక్సీ ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వాన్ని నిర్దేశించిన మెనూ సక్రమంగా అమలు చేయాలని ప్రధానోపాధ్యాయులను సూచించారు. అనంతరం గ్రామ సచివాలయాన్ని సందర్శించారు. పంచాయతీ పరిధిలో సమస్యల పరిష్కారానికి సచివాలయం సిబ్బంది చొరవ చూపించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి జమాల్ బాషా, ఉదనపు జిల్లా వైద్యాధికారి లీలా ప్రసాద్, ఏటిడబ్ల్యుఓ. ఎల్.రజని, అమెరికన్ ఇండో ఫౌండేషన్ కోఆర్డినేటర్ శ్రీకృష్ణ, కేజీహెచ్ వైద్య నిపుణులు పాల్గొన్నారు.



మందులు ఇస్తున్న పిఒ



అవగాహన కల్పిస్తున్న సిఐ

గ్రామాల్లో 'మీ కోసం మీ పోలీస్'

ప్రజాశక్తి-అరకులోయ రూరల్: అల్లూరి జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆదేశాల మేరకు మీకోసం మీ పోలీసు కార్యక్రమం అరకు సర్కిల్ ఇన్స్పెక్టర్ జీడి బాబు ఆధ్వర్యాన శనివారం మండలంలోని మాడగడ పంచాయతీ చంపగూడ, వంతుమూరులో శనివారం నిర్వహించారు. ఆన్లైన్ మోసాలు, గంజాయి అక్రమ రవాణా, నాటుసారా విక్రయాలు, దొంగతనాలు, మూడ నమ్మకాల నిర్మూలనపై అవగాహన కల్పించారు. యువత గంజాయి, మాదక ద్రవ్యాలు సేవిస్తూ విక్రయాలు చేపట్టి భవిష్యత్ నాశనం చేసుకోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ పురంధర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

కాల్ సెంటర్ ఏర్పాటు

ప్రజాశక్తి-పాడేరు: వినియోగదారుల ఫిర్యాదుల కోసం ప్రత్యేకంగా 1967 ఇంటిగ్రేటెడ్ కాల్ సెంటర్‌ను పౌర సరఫరాల శాఖ ఏర్పాటు చేసినట్లు జిల్లా సంయుక్త కలెక్టర్ జే.శివ శ్రీనివాసు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 10వ తేదీ నుండి అందుబాటులోకి వస్తుందన్నారు. వినియోగదారుల వ్యవహారాలూ, ఆహార పౌర సరఫరాలకు సంబంధించిన ప్రజా పంపిణీ వ్యవస్థ, ధాన్యం సేకరణ, గ్యాస్, పెట్రోల్, తూనికలు కొలతలు, బియ్యం కార్డు సేవలు తదితర ఫిర్యాదులు ఈ నంబర్ ద్వారా స్వీకరించి రిజిస్టర్‌లో నమోదు చేసి నమోదు సంఖ్యను ఫిర్యదారుడికి ఇస్తామన్నారు. ఫిర్యాదు పరిష్కార దశను ఆన్లైన్లో తెలుసుకోవచ్చని జేసి వివరించారు.

ఇన్‌ఫార్మర్ల నెపంతో హత్యలు దుర్మార్గం

మావోయిస్టులకు వ్యతిరేకంగా గిరిజనుల శాంతి ర్యాలీ

ప్రజాశక్తి -చింతూరు : చింతూరు డివిజన్‌లోని చెడుమూరు గ్రామపంచాయతీ బుర్కానకోటకు చెందిన సోయం సుబ్బయ్యదొర అనే గిరిజనుడిని పోలీస్ ఇన్‌ఫార్మర్ నెపంతో ఈనెల 4న మావోయిస్టులు హతమార్చడాన్ని నిరసిస్తూ శనివారం చింతూరులో గిరిజనులు శాంతిర్యాలీ నిర్వహించారు. చింతూరు పోలీస్‌స్టేషన్ నుండి చట్టి జాతీయ రహదారి వరకు వందల సంఖ్యలో గిరిజనులు మావోయిస్టులకు వ్యతిరేకంగా ప్లకార్డులు పట్టుకొని, నినాదాలు చేస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ, అమాయకులైన గిరిజనులకు ప్రలోభాలు పెట్టి పోలీసులు, సమాజానికి వ్యతిరేకంగా పనులు చేయించుకుంటూ, చివరకు పోలీస్ ఇన్‌ఫార్మర్ నెపంతో మావోయిస్టుల వారినే హతమార్చడం దుర్మార్గమన్నారు. ప్రజలకు సమస్య వస్తే పోలీసులను ఆశ్రయిస్తారని, అంతమాత్రాన వారు పోలీస్ ఇన్‌ఫార్మర్లు అయిపోతారా అని ప్రశ్నించారు నిజానికి సోయం సుబ్బయ్య మావోయిస్టు మిలీషియా సభ్యునిగా అనేక ఏళ్లుమావోయిస్టు పార్టీలో పని చేశాడన్నారు. అతడిని అన్ని విధాలా వాడుకొని, అవసరం తీరాక ఇన్ ఫార్మర్ ముద్ర వేసి హత్య చేయటం దారుణమన్నారు. సుబ్బయ్య మావోయిస్టు సభ్యుడని గ్రామంలో ఎవరిని అడిగినా చెబుతారన్నారు. చెప్పండి మావోయిస్టులారా అని ప్రశ్నించారు. బండి రేవు గ్రామంలో మడివి రాజ్‌కుమార్‌ను కూడా ఇదే తరహాలో లేకుండా చేయడం మావోయిస్టుల పిరికిపంద చర్యగా అభివర్ణించారు అమాయక గిరిజనులను వాడుకొని, చివరకు అతి కిరాతకంగా చంపడమే మావోయిస్టులు సిద్ధాంతమా అని ప్రశ్నించారు.



మావోయిస్టులకు వ్యతిరేకంగా గిరిజనం శాంతిర్యాలీ



కార్యక్రమంలో పాల్గొన్న మావోయిస్టు బాధిత కుటుంబ సభ్యులు

మా దుస్థితి ఎవరికీ రావద్దు



వ్యవసాయ పనులు, కూలినాలి చేసుకుంటూజీవనం సాగిస్తున్నాం. ఇన్‌ఫార్మర్ అంటూ నాభర్తను హత్య చేసి, మా కుటుంబాన్ని దిక్కులేని వాళ్లను చేసి రోడ్డున పడేశారు. తప్పుచేస్తే శిక్ష వేయాలే తప్ప, ప్రాణాలు తీయడం దారుణం. మావోయిస్టులారా, మా కుటుంబానికి చేసిన అన్యాయాన్ని మరే కుటుంబానికి చేయొద్దు.

సోయం గౌరమ్మ, హతుడు సుబ్బయ్య భార్య

రహదారి నిర్మాణానికి క్షేత్ర పరిశీలన



రోడ్డు నిర్మాణప్రాంతాన్ని సర్వే చేస్తున్న అటవీ, పంచాయతీరాజ్ అధికారులు

ప్రజాశక్తి -సీలేరు: గాలికొండ, పెదలంక రహదారి నిర్మాణానికి అటవీ, ఇంజనీరింగ్ శాఖ అధికారులు శనివారం క్షేత్రస్థాయి పరిశీలన చేశారు. జీకే వీధి మండలం గాలికొండ పంచాయితీ, గాలికొండ నుంచి పెద్దలంక పరిసర గ్రామాలను కలుపుకొని రూ.15 కోట్లు అంచనాతో రహదారి నిర్మాణం పనులు చేపట్టనున్నారు. రహదారి నిర్మాణానికి సంబంధించిన టెండర్ ప్రక్రియ పూర్తయింది. రహదారి నిర్మించే ప్రదేశంలో రిజర్వ్ ఫారెస్ట్‌లో ఎంత విస్తీర్ణం పోతుంది, ఎన్ని చెట్లుకు నష్టం వాటిల్లుతుంది, రహదారి నిర్మాణానికి ఎంత విస్తీర్ణం భూమి కావాలనే దానిపై డియఫ్ఒ సూర్యనారాయణ పడాల్, ఇంజనీరింగ్ అధికారుల ఆధ్వర్యంలో కొలతలు వేశారు. సర్వే అనంతరం రోడ్డు మ్యాప్ స్కెచ్‌ను రూపొందించి ప్రభుత్వాన్ని నివేదికను పంపనున్నట్లు వెల్లడించారు.. ప్రభుత్వం నుంచి అటవీశాఖ అనుమతులు పొందిన తర్వాత గాలికొండ నుంచి పెద్దలంక వరకు బిటి రోడ్డు నిర్మాణానికి చర్యలు చేపడతారు. కార్యక్రమంలో అల్లూరి జిల్లా డిఎఫ్ఒ సూర్యనారాయణ పడాల్, సీలేరు రేంజ్ అధికారి శ్రీనివాసరావు, పంచాయతీరాజ్ డిఇ కల్యాణరావు, ఎఇ ప్రకాశ్ పాల్గొన్నారు.



వ్యాపారిని ప్రశ్నిస్తున్న సంఘాల నేతలు

తూకాల్లో మోసం బట్టబయలు

- వ్యాపారిని పట్టుకున్న ప్రజా సంఘాల నేతలు

ప్రజాశక్తి-ముంచింగిపుట్టు: మండల కేంద్రంలో శనివారపు జరిగిన సంతలో ఓ వ్యాపారి తూకంలో మోసాన్ని ప్రజా సంఘాల నేతలు బట్టబయలు చేశారు. గిరిజనేతరుడైన జోలపుట్ గ్రామానికి చెందిన వ్యాపారి శ్రీనివాస్ రిమోట్ కంట్రోల్‌తో తూకాల్లో మోసాలకు పాల్పడటాన్ని మండల వర్తక సంఘం ప్రెసిడెంట్ సోనియా ప్రసన్నకుమార్, వినియోగదారుల సంఘం నాయకులు, గిరిజన సంఘం మండల కార్యదర్శి ఎంఎం శ్రీను, కాపీ లైసెన్‌లు గుర్తించారు. పది కేజీలకు రెండు కేజీల చొప్పున మోసం చేస్తున్నాడని తెలిపారు.సంఘాల నాయకులు వ్యాపారిని తహసిల్దార్ కార్యాలయానికి అప్పగించారు. ఈ కార్యక్రమంలో మండల వైస్ ఎంపీపీ 1 బోయ సత్యనారాయణ, వియోగదారుల సంఘం మండల సెక్రటరీ లకే సూర్యకాంతమ్మ, వర్తక సంఘం కమిటీ సభ్యులు సోలగం గాసిరం దొర, గిరిజన సంఘం మండల నాయకులు భీమరాజు, లక్ష్మీపురం సర్పంచ్ కొర్ర త్రినాథ్, జర్రెల వైస్ ప్రెసిడెంట్ వంతల గణపతి, జీనబంధు, డోమ్రు పాల్గొన్నారు.

డొంకరాయిలో జల విద్యుదుత్పత్తి ప్రారంభం



జెన్‌కో అధికారులతో చర్చిస్తున్న హైడల్ డైరెక్టర్ సత్యనారాయణ

ప్రజాశక్తి - సీలేరు: సీలేరు కాంప్లెక్స్ పరిధిలోని డొంకరాయి జలవిద్యుత్ కేంద్రం నుంచి విద్యుదుత్పత్తి శనివారం ఉదయం ప్రారంభించా మని డొంకరాయి ఇఇ ఎం.శ్రీనివాసరావు వెల్లడించారు. స్థానిక విలేకరులతో మాట్లాడుతూ డొంకరాయి పవర్ కెనాల్ నుంచి నీటి విడుదల సామర్థ్యం 11 అడుగులకు పెంచడం ద్వారా డొంకరాయి జల విద్యుత్ కేంద్రం నుంచి 18 మెగావాట్లు విద్యుదుత్పత్తి ప్రారంభించామన్నారు. గ్రిడ్ ఆదేశాలకు అనుగుణంగా విద్యుదుత్పత్తి చేస్తున్నట్లు వెల్లడించారు.

గోదావరి డెల్టాకు నాలుగు వేల క్యూసెక్కులు నీరు

డొంకరాయి, పోల్లూరు జల విద్యుత్ కేంద్రాల్లో విద్యుత్ ఉత్పత్తి అనంతరం గోదావరి డెల్టాకు నాలుగు వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నామని ఎస్ఇ సివిల్ కెకెవి. ప్రశాంత్‌కుమార్ వెల్లడించారు. డొంకరాయి పవర్ కెనాల్ ద్వారా అంచెంచలుగా శనివారం నాటికి 11 అడుగులు పెంచి నీటి విడుదల చేసామన్నారు విలేకరులతో మాట్లాడుతూ విద్యుత్ సౌధ హైడల్ డైరెక్టర్ ఎంవివి సత్యనారాయణ పవర్ కెనాల్ మరమ్మత్తు పనులు శుక్ర శనివారాల్లో క్షుణ్ణంగా పర్యవేక్షించారన్నారు. పవర్ కెనాల్ లోపలభాగం కాంక్రీట్ పనులు పూర్తయినప్పటికీ, బయటవైపు మరమ్మతు పనులకు మరికొద్ది రోజులు సమయం పడుతుందన్నారు. ఇంజనీర్లు నిరంతర పర్యవేక్షణలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పనులు చేపడుతున్నామని వెల్లడించారు. పవర్ కెనాల్‌కు నిరంతరం పెట్రోలింగ్ నిర్వహిస్తామని, ఇంకెక్కడైనా లోపాలు ఉన్నాయా అనే కోణంలో పరిశీలిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి చీఫ్ ఇంజనీర్ నాగేశ్వరరావు, ఇఇ బాలకృష్ణ, బాబూరావు పాల్గొన్నారు.

సైకిల్ పాలనతో సైకోకు చరమగీతం

ప్రజాశక్తి - రంపచోడవరం : మండలంలోని తామరపల్లి పంచాయతీ తామరపల్లి, నునేపల్లి గ్రామాలలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. రంపచోడవరం టిడిపి ఇన్‌ఛార్జి, మాజీ ఎమ్మెల్యే వంతల రాజేశ్వరి, మాజీ ఎమ్మెల్యే సీతంశెట్టి వెంకటేశ్వరరావు పాల్గొని ఇంటింటికి వెళ్లి నాలుగేళ్ల అరాచక పాలనపై ప్రజలకు వివరించారు. ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలను తెలుసుకుని నమోదు చేసుకున్నారు. వైసిపి విధ్వంసక పాలనపై పోరాటానికి టిడిపి సెల్‌నెంబర్‌కు మిస్డ్‌కాల్ ఇచ్చి సంఘీభావం ప్రకటించారు. చంద్రబాబు పర్యటనల్లో ప్రజలకు వస్తున్న ఆదరణ జీర్ణించుకోలేక చీకటి జిఒ ఒకటి తీసుకొచ్చారన్నారు. ప్రజావేదిక కూల్చివేతతో ప్రారంభమైన విధ్వంసకపాలన, అన్నాక్యాంటీన్ల మూసివేత, ప్రశ్నించే విక్షణ నేతలపై పోలీసులను ఉసిగొలిపి అక్రమ కేసులతో అరెస్ట్ చేయించడంతోపాటు చివరకు టిడిపి ప్రజాదరణను తట్టుకోలేక సమావేశాలు, ర్యాలీలను నిషేధించడం వంటి ప్రజావ్యతిరేక సైకో చర్యలతో రాష్ట్రాన్ని అల్లకల్లోలం చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో సైకో తరహా పాలన పోయి సుస్థిర పాలన కావాలంటే సైకిల్‌ను గెలిపించి, టిడిపికి అధికారం ఇవ్వాలన్నారు. ఒక్క చంద్రబాబు పాలనలోనే రాష్ట్రానికి మనుగడ సాధ్యమన్నారు. కార్యక్రమంలో రంపచోడవరం మండల టిడిపి అధ్యక్షులు కారం సురేష్‌బాబు, ప్రధాన కార్యదర్శి పెంటపాటి అనంత మోహన్, రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు గొర్లె సునీత, యువత అధ్యక్షులు సిద్ధ వెంకన్న దొర, బిసి సెల్ కమిటీ దిడ్డి జనార్ధనరావు, ఐటిడిపి సోషల్ మీడియా కోఆర్డినేటర్ మడకం పండుదొర, యూనిట్ ఇంఛార్జి కుంజం బాపన్న దొర, గ్రామ కమిటీ అధ్యక్షులు ఈక నాగన్న దొర, గ్రామ కమిటీ సెక్రెటరీ తెల్లం భద్రం దొర, శెట్టి నర్సి రెడ్డి, ఈక సూరన్న దొర, వార్డు సభ్యులు చొడే చిట్టబ్బాయ్, కుంజం లక్ష్మి, కుంజం చినకొండయ్య దొర, మడకం బాపన్న దొర, కుంజం గంగన్న దొర, కె.వీరస్వామి, ఈక వీరాస్వామి, కె. సత్యనారాయణ దొర పాల్గొన్నారు.



'ఇదేం ఖర్మ రాష్ట్రానికి' లో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే రాజేశ్వరి

మత్స్యకారులకు పలు పథకాలు

ప్రజాశక్తి-పాడేరు :జిల్లాలోని మత్స్యకారులకు ప్రభుత్వం మత్స్యకార శాఖ ద్వారా అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకుని లబ్ది పొందాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో కోరారు. ఎస్సీ, ఎస్టీ మహిళా మత్స్యకారులకు 60శాతం, జనరల్, బిసి మత్స్యకారులకు 40 శాతం సబ్సిడీతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వివిధ పథకాలు అమలు చేస్తున్నాయని, వీటిని లబ్దిదారులు వినియోగించు కోవాలని సూచించారు. వెయ్యి హెక్టార్ల విస్తీర్ణం కలిగిన రిజర్వాయర్లలో చేప పిల్లల పెంపకానికి రూ. 3 లక్షలు, మంచినీటి రిజర్వాయర్లలో కేజ్ కల్చర్ కు రూ.3 లక్షలు, ఐసు బాక్స్‌తో కూడిన మోటార్ సైకిల్ సరఫరాకు రూ.75 వేలు, ప్రత్యక్ష చేపల విక్రయ కేంద్రం (నిర్దేశిత ప్రదేశం లేదా మొబైల్) ఏర్పాటుకు రూ. 20 లక్షలు, ఇన్సులేటెడ్ నాలుగు చక్రాల వాహనంకు రూ. 20 లక్షలు, ఐసు బాక్స్‌తో కూడిన మూడు చక్రాల వాహనంకు రూ.3 లక్షలు, చేపల రిటైల్ మార్కెట్ (హబ్) నిర్మాణంకు రూ.కోటి, ఫిష్ కియోస్క్ నిర్మాణానికి రూ. 10 లక్షలు, ఫిష్ వేల్యూ యాడెడ్ ఎంటర్ప్రైజ్ యూనిట్ల ఏర్పాటుకు రూ. 50 లక్షలుగా నిర్ణయించటం జరిగిందని కలెక్టర్ వివరించారు. ఆసక్తి ఉన్న మత్స్యకారులు సమీపంలో ఉన్న సచివాలయాల డిజిటల్ సహాయకులను సంప్రదించి దరఖాస్తు చేసుకో వాలన్నారు. ఫోటోతో కూడిన ధరఖాస్తుతో పాటు అవసరమైన డాక్యుమెంట్లు, ప్రాజెక్ట్ రిపోర్టులు అప్ లోడ్ చేయాలని కలెక్టర్ సూచించారు. ఇతర వివరాలకు ఫోన్: 9701857618, 8143916878 నెంబర్లలో సంప్రదిం చాలన్నారు.

వ్యాయామ ఉపాధ్యాయులకు శిక్షణ

ప్రజాశక్తి-పాడేరు: జిల్లా కేంద్రంలోని తలారి సింగి ఆశ్రమ ఉన్నత పాఠశాలలో అంబేద్కర్ ఇండోర్ స్టేడియంలో గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులకు ఒకరోజు ఓరియంటేషన్ ప్రోగ్రాం శనివారం నిర్వహించారు. ఇండియా క్విట్ ఇండియా అకాడమిక్ మోనిటరింగ్ యాప్‌పై శిక్షణ ఇచ్చారు. ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్ మాట్లాడుతూ, ఈ కార్యక్రమం ప్రతి క్రీడాకారుడి కెరీర్‌కు ఎంతో ప్రయోజన కరంగా ఉంటుందని తెలిపారు. ఈ ఓరియంటేషన్ ప్రోగ్రామ్ వ్యాయామ ఉపాధ్యాయులు సద్వినియోగ పరుచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడాభివృద్ధి అధికారి జగన్మోహనరావు, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా కార్యదర్శి సూరిబాబు, కోఆర్డినేటర్లు కొండబాబు, భూపతి రాజు, సభ్యులు సద్దు అప్పలరాజు, సింహాచలం తదితరులు పాల్గొన్నారు


ఆర్థిక సాయం అందిస్తున్న పెదబయలు విఆర్ఒ కె.సత్యారావు

రూ.5 వేల ఆర్థిక సాయం

ప్రజాశక్తి-పెదబయలు:మండలంలోని పర్రేడ పంచాయతీ గ్రామ తలయారి గంగాధరం మృతి చెందడంతో దహన ఖర్చుల నిమిత్తం రూ.5000లు మృతిని భార్య పార్వతమ్మకు విఆర్ఒ సత్యారావు అందించారు. ఈ కార్యక్రమంలో విఆర్ఏ యూనియన్ ప్రెసిడెంట్ నాగన్న తదితరులు పాల్గొన్నారు.


సంతలో విక్రయాలు చేస్తున్న గిరిజనులు

వారపు సంతలు కిటకిట

ప్రజాశక్తి-హుకుంపేట: సంక్రాంతి పండుగు సమీపిస్తుండటంతో మండలంలో వారపు సంతలు కిటకిటలాడుతున్నాయి. మండల కేంద్రంలోని వారపు సంతలో కోళ్లు, గొర్రెలు, మేకల అమ్మకాలు భారీగా జరిగాయి. నూతన వస్త్రాలు, ఇంటికి రంగులు గిరిజనులు కొనుగోలు చేశారు. దుకాణాలు జనాలతో కిటకిటలాడింది.

మన్యంలో వణికిస్తున్న చలి

కనిష్ట స్థాయిలో ఉష్ణోగ్రతలు
మినుములూరులో 8 డిగ్రీలు

ప్రజాశక్తి-పాడేరుటౌన్:అల్లూరి సీతారామరాజు జిల్లాలో ప్రజలను చలి వణికిస్తోంది. ఒక్కసారిగా ఉష్ణోగ్రతలు పడిపోవడంతో మన్యం ప్రాంతమంతా తీవ్రమైన చలి నెలకొంది. శుక్రవారం రాత్రి నుంచి ఉష్ణోగ్రతలు బాగా తగ్గాయి. మినుములూరులో 8 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రత నమోదైంది. స్థానిక ప్రజలు, పర్యాటకులు చలి మంటలతో సేదతీరుతున్నారు. పొగ మంచు దట్టంగా వ్యాపించడంతో లైట్లు వేసుకుని చోదకులు వాహనాలను నడుపుతున్నారు.


పాడేరులో మంచు దృశ్యం

ప్రమాదాల నివారణకు బోర్డులు



పోలీసులు ఏర్పాటు చేసిన సైన్ బోర్డ్

సిఐ సుధాకర్

ప్రజాశక్తి-పాడేరు టౌన్: రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని అల్లూరి జిల్లా కేంద్రం పాడేరు సిఐ బి.సుధాకర్ తెలిపారు. సిఐ ఆధ్వర్యంలో పోలీసులు శనివారం పాడేరుకు సమీపంలోని ఆయా ప్రాంతాల్లో ప్రమాద నివారణ చర్యలు చేపట్టారు. రోడ్ ప్రమాదాలు జరిగే ప్రాంతాలను గుర్తించి పాడేరు ఘాట్ రోడ్, చింతలవీధి జంక్షన్, మెట్ట బంగ్లా తదితర ప్రాంతాల్లో సైన్ బోర్డ్స్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో చేపట్టాల్సిన భద్రత చర్యల్లో భాగంగా సైన్ బోర్డ్స్ ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్ఐ జి.లక్ష్మణరావు, సిబ్బంది పాల్గొన్నారు

తక్కువ ధరకు కొనుగోలు చేస్తే చర్యలు

కాఫీ బోర్డు ఎఇఒ బాలం నాయుడు

ప్రజాశక్తి -హుకుంపేట:దళారుల తక్కువ ధరకు కాఫీ కొనుగోలు చేస్తే కేసు తప్పదని కాఫీ అసిస్టెంట్ ఈవో టీ బాలం నాయుడు తెలిపారు. శనివారం వారపు సంతలో కాఫీ, రాజ్‌మా, పసుపు, అల్లం తదితర పంటలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, దళారులకు తక్కువ ధరకు అమ్మకాలు చేపట్టి మోసపోవద్దన్నారు. ఐటీడీఏ కాఫీ బోర్డు ఏర్పాటు చేసిన ధరలకే కొనుగోలు చేయాలని వ్యాపారస్తులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కాఫీ లైసెన్ వర్కర్ కే వాసు దేవుడు, బి.నారాయణ, సత్యానందం పాల్గొన్నారు


వారపు సంతలో గిరిజన ఉత్పత్తులను పరిశీలిస్తున్న బాలంనాయుడు

కేలండర్, డైరీ ఆవిష్కరణ

ప్రజాశక్తి-పెదబయలు:స్థానిక గిరిజన బాలూర పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయుల సమావేశంలో పిఆర్‌టియు రాష్ట్ర కార్యదర్శి చెట్టి మత్యవరప్రసాద్ ఆధ్వర్యంలో మండల విద్యాశాఖాధికారి కె.సింహాచలం, గురుకులం ప్రిన్సిపల్ శంకర్రావులు పిఆర్‌టియు కేలండర్ డైరీలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు స్వామి, ప్రవీణ్, గంగమ్మ, నాగరాజు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న డిఇఒ

డిఇఒ రమేష్ పర్యటన

ప్రజాశక్తి- జి.మాడుగుల: మండలంలో పలు ఆశ్రమ పాఠశాలను శనివారం జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్ తనిఖీలు నిర్వహించారు. బంధ వీధి ఆశ్రమ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి ఉపాధ్యాయుల సమయపాలన పాటించాలని, విద్యార్థులకు మెనూ సక్రమంగా అమలు చేయాలన్నారు.అనంతరం జి.మాడుగుల మండల కేంద్రంలో హైస్కూలును సందర్శించి, 10వ తరగతి పరీక్షల గదులను పరిశీలించారు. విద్యార్థులు ఎటువంటి ఇబ్బందులు పడకూడదని ఆయన అన్నారు.

పంచ గ్రామాల భూ సమస్యపై ధర్నా

ప్రజాశక్తి-సింహాచలం: పంచ గ్రామాల భూ సమస్యను పరిష్కరించాలని కోరుతూ సింహాచలంలో సమైక్య ప్రజా రైతు సంక్షేమ సంఘం ఆధ్వర్యాన ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సమైక్య ప్రజా రైతు సంక్షేమ సంఘం నాయకులు టివి.కృష్ణంరాజు బి రమణి మాట్లాడుతూ, పంచ గ్రామాల భూ సమస్యను పరిష్కరిస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చిన జగన్మోహన్‌రెడ్డి నేటికీ పరిష్కరించలేదన్నారు. పంచ గ్రామాల భూ సమస్య పరిష్కారానికి ప్రభుత్వం కమిటీ వేసి మూడున్నరేళ్లు గడిచినా అతీగతీ లేదన్నారు. సింహాద్రి దేవస్థానం వద్ద 1996లో గత ప్రభుత్వం ఇచ్చిన పట్టా తప్ప ఎటువంటి ఆధారాలూ లేవన్నారు. 1903లో జరిగిన గిల్మన్ సర్వే తర్వాత ఎటువంటి సమగ్ర అధికారిక సర్వే జరగలేదని తెలిపారు. 1903లో జరిగిన సర్వే సెటిల్‌మెంట్ రికార్డుల ప్రకారం 1785 ఎకరాలు జిరాయితీ భూములుగా అనేక మంది రైతులు పేర్లు ఉన్నాయని చెప్పారు. దేవస్థానానికి కేవలం 39.5 ఎకరాలు మాత్రమే ఉన్నట్లు రికార్డుల ద్వారార స్పష్టమవుతోందని తెలిపారు. ప్రస్తుతం ఎవరి ఆధ్వర్యంలో ఉన్న ఇల్లు స్థలాల్లో వారు మరమ్మతులు సహ నిర్మాణాలను అనుమతించాలని, సింహాచల దేవస్థానానికి 1996- 97 లలో ఇచ్చిన అక్రమ పట్టాల రద్దుచేయాలని, దేవస్థానం దాడులను అరికట్టాలని. 1903 సర్వే సెంటిమెంట్ గిల్మన్ రికార్డు ఆధారంగా భూ హక్కు జారీని గుర్తించాలని నినదించారు. పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి రమాప్రభ ఈ ధర్నాకు సంఘీభావం తెలిపారు. ధర్నా అనంతరం రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సమైక్య ప్రజా రైతు సంక్షేమ సంఘం సభ్యులు సూర్యారావు, బి.అరుణ్‌కుమార్, ఎం.రాంభద్రరావు, ప్రసాద్, సత్యనారాయణ, తెలుగు యువత అధికార ప్రతినిధి సత్తివాడ శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

సుబ్బారెడ్డిని కలిసిన చొక్కాకుల

ప్రజాశక్తి-సీతమ్మధార : ఉత్తరాంధ్ర జిల్లాల రీజనల్ వైసిపి కో-ఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డిని విశాఖపట్నం ఎయిర్‌పోర్టులో పార్టీ రాష్ట్ర కార్యదర్శి, పాడేరు నియోజకవర్గం పరిశీలకులు చొక్కాకుల వెంకటరావు మర్యాదపూర్వకంగా కలిశారు.


వైవి.సుబ్బారెడ్డికి పుష్పగుచ్ఛం అందిస్తున్న చొక్కాకుల వెంకటరావు

6 గంటల్లో.. భారీ దొంగతనం కేసు ఛేదన

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : ఎంవిపి పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం రాత్రి జరిగిన భారీ దొంగతనం కేసులో నలుగురు నిందితులను కేవలం ఆరు గంటల్లోనే పట్టుకున్నట్టు నగర పోలీస్ కమిషనర్ సిహెచ్.శ్రీకాంత్ తెలిపారు. ఈ మేరకు శనివారం సాయంత్రం తన కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ సంఘటన వివరాలు తెలిపారు. శుక్రవారం రాత్రి ఎంవిపి కాలనీ సెక్టార్ -1లో నివాసం ఉంటున్న 72 సంవత్సరాల అశోక్ కుమార్ ఇంట్లోకి నలుగురు చొరబడి ఇంట్లో ఉన్న వారిని కత్తులు, కత్తెరలతో బెదిరించారన్నారు. రూ.15 లక్షల విలువయిన 30 తులాల బంగారం, డైమండ్, వెండి ఆభరణాలను, 3 వాచీలు, 2 ఫోన్లను, రూ.7 వేలు నగదును అపహరించి పరారయ్యారని తెలిపారు. వెంటనే బాధితుని కుమారుడు చంచల్ గుప్తా అప్రమత్తమై 112 ద్వారా పోలీసులకు ఫిర్యాదు చేయగా వెంటనే స్పందించిన పోలీసులు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి నైట్ పెట్రోల్, సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి శనివారం తెల్లవారుజాము 4:30 గంటలకు నిందితులను పట్టుకున్నారన్నారు. నిందితుల్లో బీహార్‌కు చెందిన మిథలేష్ కుమార్ యాదవ్, ముకేశ్ కుమార్, ప్రదీప్ యాదవ్, జార్ఖండ్‌కు చెందిన చందన కుమార్ ఉన్నారన్నారు. రైలు కోసం ఎదురు చూస్తుండగా వీరిని స్టేషన్‌లో అరెస్టు చేసి చోరీ సొత్తును స్వాధీనం చేసుకున్నామన్నారు.

నేడు సినీ సంగీత విభావరి

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : ప్రవాసాంధ్ర గాయని మణిశాస్త్రి, ప్రముఖ సీనియర్ గాయనీ గాయకులు చంద్రతేజ, వినోద్ బాబు, శేషుకుమారి అరుదైన కలయికలో విశాఖ నగరాన ప్రత్యేక సినీ సంగీత కార్యక్రమం జరుగనుంది. డాబాగార్డెన్స్‌లోని అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రం వేదికపై ఆదివారం సాయంత్రం 6 గంటల నుంచి ఈ సంగీత కార్యక్రమం ప్రారంభమవుతుందని రసజ్ఞ సాంస్కృతిక సేవా సంస్థ, గంగాధర్ ఫైన్ ఆర్ట్స్ సంస్థ నిర్వాహకులు డాక్టర్ వేమలి త్రినాథరావు, అంజుశ్రీ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలుగు రాష్ట్రాల్లో సినీ సంగీత రంగంలో పాడుతా తీయగా, స్వరాభిషేకం వంటి స్టేజ్, టీవి రియాల్టీ షోల ద్వారా ప్రాచుర్యం పొందిన సీనియర్ గాయకులు చంద్రతేజ, వినోద్ బాబు ద్వయం తొలిసారిగా విశాఖ వేదికపై పూర్తిస్థాయి కచేరీలో పాల్గొంటారని తెలిపారు. మాజీ మంత్రి దాడి వీరభద్రరావు, ఇన్‌కం ట్యాక్స్ డిప్యూటీ కమిషనర్ డాక్టర్ జి.కృష్ణారావు, స్టార్‌మేకర్ సత్యానంద్, లీడర్ పత్రిక సంపాదకులు వివి.రమణమూర్తి అతిథులుగా పాల్గొంటారని వెల్లడించారు.

మౌలిక వసతుల కల్పనకు కృషి

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : నగరంలో మౌలిక వసతుల కల్పనే ప్రథమ కర్తవ్యమని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. శనివారం ఆమె నాలుగో జోన్ పరిధి 28వ వార్డు నెహ్రూ నగర్, గవర్నర్ బంగ్లా ప్రాంతాలలో సుమారు రూ. 23.40 లక్షల వ్యయంతో పలు అభివృద్ధి పనులకు తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త అక్కరమాని విజయనిర్మల, వార్డు కార్పొరేటర్ పల్లా అప్పలకొండలతో కలిసి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో వార్డ్ ఇన్‌ఛార్జి పల్లా దుర్గారావు, జోనల్ కమిషనర్ శివప్రసాద్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ సత్యనారాయణ పాల్గొన్నారు.

ఉత్సాహంగా మాస్టర్ అథ్లెటిక్స్

ప్రజాశక్తి-గుంటూరు : మాస్టర్ అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మాస్టర్ అథ్లెట్లకు గుంటూరు ఎన్‌టిఆర్ స్టేడియంలో శనివారం పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో ఓవరాల్ ఛాంపియన్‌షిప్ విశాఖపట్నం వారు సాధించారు. మెన్స్ ఛాంపియన్‌షిప్ గుంటూరు వారు, మహిళా ఛాంపియన్‌షిప్ నెల్లూరు వారు సాధించారు. ఈ సందర్భంగా ముగింపు కార్యక్రమంలో కోవెల మూడి నాని పాల్గొని పతకాలు అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్ద వయస్సు కలిగిన క్రీడాకారులు యువతకు ఆదర్శమని పేర్కొన్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు లాల్‌వజీర్, రవి, కాలేషావలి, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఎపికి ప్రత్యేక హోదా ఇవ్వాలి

ప్రజాశక్తి - కలెక్టరేట్ : విభజనతో తీవ్రంగా నష్టపోయిన ఆంధ్రప్రదేశ్‌కు కేంద్రం ప్రత్యేక హోదా ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఆమ్ ఆద్మీ పార్టీ ఆధ్వర్యంలో మూడు రోజులపాటు తలపెట్టిన నిరాహార దీక్షలు జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద శనివారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర మహిళా కన్వీనర్ డాక్టర్ శీతల్ మదన్, రాష్ట్ర మాజీ కన్వీనర్ పోతిన వెంకట రామారావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి ప్రత్యేక హోదా ఎంతో అవసరమన్నారు. ప్రత్యేక హోదా వస్తే రాష్ట్రానికి పెట్టుబడులు అధికంగా వస్తాయన్నారు.

9 నెలలు.. రూ.190 కోట్లు ఆదాయం

ఊపందుకోని రిజిస్ట్రేషన్లు - వెనుకబడ్డ యలమంచిలి

ప్రజాశక్తి - అనకాపల్లి ప్రతినిధి

ప్రత్యేక జిల్లా ఏర్పాటుతో స్థిరాస్తి వ్యాపారం ఊపందుకుంటుందన్న రియల్టర్ల అంచనాలు తలకిందులవుతున్నాయి. రియల్ ఎస్టేట్ రంగం ఆశించిన స్థాయిలో పరుగులు తీయడంలేదు. ఇతర ప్రాంతాల నుంచి వచ్చి వ్యవసాయ, వ్యవసాయేతర ఆస్తుల కొనుగోలుపై ఆసక్తి కనబర్చకపోవడంతో ఆ ప్రభావం రిజిస్ట్రేషన్ల ఆదాయంపై పడింది. భూముల వ్యవహారాల్లో లిటిగేషన్లు పెరగడంతో కొనుగోలుకు ముందుకురాని పరిస్థితి నెలకొంది. యలమంచిలి సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయ పరిధిలోని ప్రాంతాల్లో ప్రధాన రహదారులకు అనుకొనివున్న గ్రామాలు, అచ్యుతాపురం, రాంబిల్లి సెజ్ సమీపంలో పెరిగిన భూముల విలువతోపాటు వివాదాలు ఎక్కువవుతున్నాయి. ఈ కారణంగా జిల్లాలోని పది సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల పరిధిలో ఎక్కువ ఆదాయం సమకూరాల్సిన యలమంచిలి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో అతి తక్కువ రిజిస్ట్రేషన్లు జరిగాయి. జిల్లాలో ఈ ఆర్థిక సంవత్సరం (2022-23)లోని మూడు త్రైమాసికాల (డిసెంబరు) వరకు వ్యవసాయ, వ్యవసాయేతర రిజిస్ట్రేషన్ల ద్వారా ప్రభుత్వానికి రూ.190.23 కోట్ల ఆదాయం లభించింది. డిసెంబరు వరకు రూ.266.86 కోట్లు రిజిస్ట్రేషన్ల ద్వారా ఆదాయం సమకూరుతుందని రిజిస్ట్రేషన్లు, స్టాంపుల శాఖాధికారులు అంచనా వేశారు. కానీ డిసెంబరు నాటికి రూ.190.23 కోట్ల (71.28 శాతం) ఆదాయం వచ్చింది.


జిల్లాలోని రెండు త్రైమాసకాల (సెప్టెంబరు)కు రూ.180.36 కోట్ల ఆదాయం వస్తుందని అంచనావేయగా, రూ.132.90 కోట్లు (73.69 శాతం) సమకూరింది. గడచిన మూడు నెలల్లో రిజిస్ట్రేషన్లు 2.41 శాతం తగ్గుముఖం పట్టాయి. అనకాపల్లి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో సెప్టెంబరు వరకు లక్ష్యంలో 96.44 శాతం రిజిస్ట్రేషన్లు జరగ్గా, డిసెంబరు నాటికి ఆ శాతం 82.92 శాతానికి పడిపోయింది. అయినా పదింటిలో అనకాపల్లి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం రిజిస్ట్రేషన్లలో మొదట స్థానంలో నిలిచింది. యలమంచిలి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ల శాతం సెప్టెంబరు నుంచి డిసెంబరుకు 54.19 నుంచి 58.58 శాతానికి కాస్త పెరిగింది. అయితే మిగిలిన తొమ్మిది సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల నుంచి సమకూరిన ఆదాయం కంటే యలమంచిలి వెనుకబడివుంది. జాతీయ రహదారికి సమీపంలో లేని కొన్ని ప్రాంతాల్లో వ్యవసాయ భూముల క్రయవిక్రయాలు జరగడంతో ఆ మేరకు రిజిస్ట్రేషన్లు పెరిగాయి.

సబ్ రిజిస్ట్రార్ల వారీగా ఏప్రిల్ నుంచి డిసెంబరు వరకు లక్ష్యం, ఆదాయం (రూ.కోట్లలో)

సబ్ రిజిస్ట్రార్	లక్ష్యం	ఆదాయం	శాతం
1.అనకాపల్లి	55.96	46.40	82.92
2.చోడవరం	16.42	11.04	67.26
3.కె.కోటపాడు	5.24	4.10	78.16
4.కోటవురట్ల	9.48	6.88	72.58
5.లంకెలపాలెం	49.13	33.57	68.33
6.మాడుగుల	6.16	4.45	72.21
7.నక్కపల్లి	23.92	18.31	76.53
8.నర్సీపట్నం	18.04	13.00	72.06
9.సబ్బవరం	26.12	19.44	74.42
10.యలమంచిలి	56.34	33.00	58.58

జి - 20 సదస్సు నిర్వహణకు పక్కా ఏర్పాట్లు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : మార్చి 28, 29 తేదీల్లో జరగబోయే జి -20 సదస్సుకు పక్కాగా ఏర్పాట్లు జరుగుతున్నాయని మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వై.శ్రీలక్ష్మి అన్నారు. శనివారం మధ్యాహ్నం విఎంఆర్‌డిఎ సమావేశ మందిరంలో ఆమె విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిర్వహణ ఏర్పాట్లపై అధికారులతో ఇప్పటికే సమీక్ష నిర్వహించామన్నారు. ఈ సదస్సుకు సుమారు 45 దేశాల నుంచి ప్రతినిధులు హాజరవుతారని తెలిపారు. సుమారు 200 మంది ప్రతినిధులు పాల్గొంటారని వెల్లడించారు. వివిధ దేశాల నుంచి వచ్చే ప్రతినిధులను ఆకట్టుకునేలా విశాఖ నగరాన్ని సుందరీకరణ చేస్తున్నామన్నారు. వివిధ టూరిస్ట్ ప్రదేశాలతో పాటు ప్రాచీన ప్రాచుర్యం కలిగిన ప్రదేశాలను సుందరీకరిస్తున్నామన్నారు. వారికి అర్థమయ్యే భాషలో తెలిపేందుకు ట్రాన్స్‌లేటర్లను కూడా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున మాట్లాడుతూ జి - 20 సదస్సు నిర్వహణకు అన్ని ఏర్పాట్లూ చేస్తున్నట్టు తెలిపారు. అందులో భాగంగా 8 జిల్లా కమిటీలను ఏర్పాటు చేశామన్నారు. ఈ కమిటీలు స్టేట్ లెవెల్ కమిటీలతో అనుబంధంగా పని చేస్తాయన్నారు. జిల్లాలో ప్రముఖంగా 10 టూరిస్ట్ ప్రాంతాలను గుర్తించామన్నారు. పోలీస్ కమిషనర్ సిహెచ్.శ్రీకాంత్ మాట్లాడుతూ వివిధ దేశాల నుంచి వచ్చే ప్రతినిధులకు భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించడంతో పాటు రెండు రోజుల పాటు వారు సంచరించే ప్రాంతాలలో ఎటువంటి సమస్యలూ ఉత్పన్నం కాకుండా పటిష్టమైన భద్రత కల్పిస్తామన్నారు. ఎఎస్ఆర్ జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో అరకు, బొర్రాలను టూరిస్ట్ ప్రాంతాలుగా సుందరీకరణ చేస్తున్నామన్నారు. వీటి సందర్శనకు వచ్చే వివిధ దేశాల ప్రతినిధులకు ట్రైబల్ కల్చర్, కళలను తెలియజేస్తామన్నారు. అతిథులకు ఇది ఒక తీపి గుర్తుగా ఉండేలా ఏర్పాట్లు చేస్తామన్నారు. కార్యక్రమంలో జివిఎంసి కమిషనర్ పి.రాజాబాబు, తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న శ్రీలక్ష్మి


సావిత్రిబాయి పూలేకు నివాళులర్పిస్తున్న మహిళా టీచర్లు

మహిళల ఆశా జ్యోతి సావిత్రిబాయి పూలే

ప్రజాశక్తి - విఆర్.పురం: మండలంలోని రేఖపల్లి మినీ గురుకులం పాఠశాల ప్రాంగణంలో యుటియఫ్ విఆర్.పురం మండల కమిటీ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతిని నిర్వహించారు. లక్ష్మీ, కె.తులసివరలక్ష్మి అధ్యక్షత వహించిన సభలో భారతదేశ మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ పూర్వ సహాధ్యక్షురాలు యం.విజయ మాట్లాడుతూ బాలికా విద్య కోసం, తిరోగమన విధానాలకు వ్యతిరేకంగా పోరాడిన సావిత్రిబాయి పోరాడారని కొనియాడారు. బాలికలు విద్య, క్రీడా, వైద్య, సాంస్కృతిక రంగాల్లో ప్రతిభను సాటి, దేశ పురోభివృద్ధిలో ప్రముఖ పాత్ర పోషించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో టి.విజయ కుమారి, రమాదేవి, కె.శారద, యం.సుబ్బలక్ష్మీ, టి.మీనా, వి.సుమలక్ష్మి, యం.వరలక్ష్మీ, డి.దేవమణి, జె.రాములమ్మ, తిరుపతమ్మ పాల్గొన్నారు.

రాములమ్మ మౌన దీక్షకు సంఘీభావం

ప్రజాశక్తి - చింతూరు : కూనవరం మండలం బాందారుగూడెం గ్రామ గిరిజన యువతి పి.రాములమ్మను మోసం చేసిన ముత్యాల శ్రీనును వెంటనే అరెస్టు చేయాలని చింతూరు మండల కన్వీనర్ బిజెపి డివిఎస్ఎన్ రమణారెడ్డి కోరారు. రాములమ్మ మౌనదీక్షకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, నిత్య పెళ్లికొడుకు శ్రీనివాస్ వైద్యంతో అమాయక యువతులను మోసం చేస్తున్నాడని బాధితులు ఫిర్యాదు చేసినా పోలీసులు పట్టించుకుపోవడం బాధాకరమన్నారు. రాములమ్మ పోరాటానికి బిజెపి చింతూరు మండల కమిటీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు వెల్లడించారు. స్థానిక పోలీసులు దీనిపై స్పందించని పరిస్థితుల్లో జిల్లా ఎస్పి చొరవచూపి, ప్రత్యేకాధికారి ద్వారా విచారణ చేపట్టి బాధిత యువతికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తుర్రం అశోక్, మిడియం రమణమ్మ, సొడే సత్యవతి పాల్గొన్నారు.

అధికారుల నిర్లక్ష్యం వల్లే రోడ్డు పనుల్లో జాప్యం

ప్రజాశక్తి - సీలేరు: ఆర్అండ్‌బి అధికారులు నిర్లక్ష్యం కారణంగా ఆర్‌వి నగర్ నుంచి పాలగెడ్డ వరకు ప్రధాన రహదారి పనులు నత్తనడకన సాగుతున్నాయని భారతీయ ఆదివాసీల సమైక్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నాయకులు రామ్ గోపాల్ ఆరోపించారు శనివారం విలేకరులతో మాట్లాడుతూ ఈ రహదారికి సంబంధించిన వివరాలను సమాచార హక్కు చట్టంద్వారా రోడ్లు భవనాల శాఖ నుంచి పొందానన్నారు. 2016- 17లో రూ.84కోట్లతో రోడ్డు పనులు మంజూరైతే, కె.సి.పి ఇంజనీర్స్ ప్రైవేట్ లిమిటెడ్, సాయినాథ్ కన్స్ట్రక్షన్, ఇంపీరియల్ కోస్టల్ ఇన్ఫ్రాస్ చెందిన గుత్తేదారులు టెండర్లు దక్కించుకున్నారన్నారు. 17.10 కిలోమీటర్లు మెటల్ లేయర్ వేసి, 6.89 కిలోమీటర్లు తారు రోడ్డు నిర్మాణ పనులు చేపట్టారన్నారు. ఘాట్ రోడ్లో 1500 మీటర్ల సిసిరోడ్డు నిర్మాణం కూడా చేపట్టారన్నారు. ఆర్‌టిఐ చట్టం ద్వారా వివరాలు కోరగా, . అధిక వర్షాలు, కరోనా కారణంగా పనులు నిలిచిపోయినట్లు చెప్పి, తమ నిర్లక్ష్యం, తప్పులను కప్పిపుచ్చుకోవాలని ఆర్అండ్‌బి అధికారులు చూస్తున్నారన్నారు. దీనిపై అఖిలపక్షం ఆందోళన చేపట్టినా అధికారుల్లో కదలిక లేకపోవడం దుర్మార్గమన్నారు. సంబధిత అధికారులు స్పందించి, తక్షణమే పూర్తిస్థాయిలో రోడ్డు నిర్మాణం చేపట్టాలని కోరారు.

మోడరన్ ఫిష్ మార్కెట్ ప్రారంభం

ప్రజాశక్తి - కలెక్టరేట్ : ఫిషింగ్ హార్బర్‌లో రూ.2.75 కోట్లతో నిర్మించిన మోడరన్ ఫిష్ మార్కెట్‌ను రాష్ట్ర మత్స్య శాఖ మంత్రి సీదరి అప్పలరాజు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ వైసిపి పాలనలో మత్స్యకారులకు అన్ని విధాలా మేలు జరుగుతోందని అన్నారు. కార్యక్రమంలో ఎంపీ ఎంవివి.సత్యనారాయణ, కోస్టల్ మెకనైజడ్ ఫిషింగ్ బోటు అపరేటర్స్ అసోషియేషన్ ప్రెసిడెంట్ బర్రి కొండ బాబు పాల్గొన్నారు.